టీబీజీకేఎస్ కమిటీతో సంబంధం లేదు

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

- కేసీఆర్ సూచన మేరకే యూనియన్ కార్యకలాపాలకు విరామం
- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

రామగిరి మే 15: సింగరేణిలో టీబీజీకేఎస్ యూనియన్ పేర వేసిన కొత్త కమిటీకి బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధంలేదని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రకటించారు. గురువారం సెంటినరీకాలనీలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ సూచనల మేరకే కొంతకాలం యూనియన్ కార్యకలాపాలకు విరామం ఇచ్చినట్లు వెల్లడించారు. గుర్తింపు సంఘం ఎన్నికలకు సైతం దూరంగా ఉన్నామని గుర్తుచేశారు. కొందరు స్వప్రయోజనాల కోసం టీబీజీకేఎస్ కమిటీ పేరిట నాటకానికి తెరలేపారని మండిపడ్డారు. గతంలో యూనియన్ ముసుగులో కొందరు కార్మిక నేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడడం తోనే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. మంథని నియోజకవర్గ పరి ధిలోని ఆర్జీ- 3, ఆర్జీ- 2 ఏరియాల కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. గతంలోని యూనియన్ నేతలు మోసం చేయడంతోనే 2018 లో ఆర్జీ- 3 డివిజన్ పన్నూర్ జీపీ పరిధిలోని సెంటినరీకాలనీలో మూడు ఎంపీటీసీ స్థానాలు ప్రతిపక్షాలు గెలిచాయని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు జక్కు రాజేశ్, పూదరి సత్యనారాయణ, మ్యాదరవేన కుమార్, కన్నూరి శ్రీశైలం, ధర్మల రాజసంపత్, విజ్జగిరి భూమయ్య, దేవ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, ఆసం తిరుపతి పాల్గొన్నారు.

మట్టి దందా వెనుక 'హస్తం'

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్, మే 15: మట్టి దందాను వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇసుక, మట్టి దందాను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు అధికారంలోకి రాగానే చేస్తున్న దేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు తాను చేస్తున్న మట్టి మాఫియాపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించకుండా ఎన్నికల సమయంలో తీర్మానం ఏలా ఇచ్చారని ప్రశ్నించారు. జూలపల్లి వద్ద చెరువులో నుంచి ఇటుక బట్టీలకు మట్టిని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ మట్టి మాఫియా వ్యవహారంలో ఎవరికెంత వాటా ఉందో ఎవరికి ఎంత ముట్ట చెబుతున్నారో బహిర్గతం చేయాలన్నారు. రాష్ట్ర మంత్రి ప్రోత్సాహం, అండదండలతో పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. మట్టి తరలింపు జరుగుతున్న మండలంలోని జూలపల్లి చెరువును పరిశీలించి వాస్తవిక పరిస్థితి ఏమిటో తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలల కాలం కూడా గడవకముందే దోపిడి రాజ్యాన్ని, మాఫియా రాజ్యాన్ని నియంతృత్వ నియంత పాలనకు మంథని నియోజక వర్గంలో శ్రీకారం చుట్టారని విమర్శించారు. మాజీ జడ్పీ చైర్మన్ మేకల సంపత్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి,నీలం శ్రీనివాస్,తోట వీర య్య, సుధాకర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అనుమతులతోనే మట్టి తవ్వకాలు

జూలపల్లి పెద్ద చెరువులో అనుమతుల మేరకే మట్టి పూడికతీత పనులు జరుగుతున్నాయని జిల్లా మైనింగ్ ఏడీ శ్రీనివాస్ తెలిపారు. జూలపల్లి పెద్ద చెరువులో నిబంధనలు అతిక్రమించి మట్టి తవ్వకాలు చేస్తున్నారని వచ్చిన పిర్యాదుల మేరకు ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. మట్టి తరలింపు కోసం ఓ బ్రిక్స్ సంస్థ నిర్వాహకులు దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందారని వెల్లడించారు. ఒక ఇటుక బట్టి వ్యాపారి చెరువు నుంచి మొదటి విడతగా 4వేల క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు కోసం అనుమతి తీసుకున్నాడని అన్నారు. ఆ సంస్థ తరపున మొత్తం 60వేల క్యూబిక్ మీటర్లకు సంబంధించి మట్టి తరలింపుకు అనుమతులు పొందారన్నారు. ఈనెల 21 వరకు గడువు ఉందన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నిర్వహించాల్సి ఉంటుందని వెల్లడించారు. రాత్రి వేళల్లో మట్టి తరలించవద్దని హెచ్చరించారు.

ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్‌ల నిర్వహణ

పెద్దపల్లి, మే15: కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్‌లో టీఎస్పీఎస్సీ గ్రూప్-1, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌కు సంబంధించి ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా విధానం ఆఫ్‌లైన్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల ఉమ్మడి కరీంనగర్(కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి) జిల్లా అభ్యర్థులు www.tsbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రూప్-1కు సంబంధించి ఈ నెల 18, 20, 22, 24, 25, 27, 29,31,జూన్ 1, 3 తేదీల్లో ప్రిలిమ్స్ పరీక్ష కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ నందు, యూపీ ఎస్సీకి సంబంధించి ఈ నెల 23, 26, 28, 30, జూన్ 2, 4, 6, 8, 10, 12 తేదీల్లో పరీ క్షలు హైదరాబాద్ స్టడీ సర్కిల్‌లో ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి సమాచారం కోసం 040-24071178, 040 -27077929 నందు సంప్రదించాలని సూచించారు.

దుస్తుల పంపిణీ

ఎలిగేడు, మే 15: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి జయంతి సందర్భంగా ఎలిగేడులోని బస్టాండ్ కూడలిలో ఎలిగేడు, నారాయణపల్లి గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. ముకుందరెడ్డి హయాంలో మండలం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మాజీ సర్పంచులు మడ్లపెల్లి భారతి అంజయ్య, బాసంపెల్లి కొండయ్య, ఎలిగేడు సింగిల్‌విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి, తాటిపెల్లి సతీష్‌బాబు, మాజీ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్, మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు చింతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మామిడాల రమేశ్, కవ్వంపెల్లి నారాయణ, అమ్ముల శ్రీనివాస్‌యాదవ్, కవ్వంపెల్లి కొండయ్య బుర్ర శ్రీనివాస్, న్యాతరి సంపత్, కంకణాల రాజిరెడ్డి, కప్పల ప్రవీణ్, గీట్ల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

లోక్‌సభ ఎన్నికల్లో ఆసక్తి చూపని ఓటర్లు

- మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో భారీగా పడి పోయిన పోలింగ్ శాతం
- గత అసెంబ్లీ ఎన్నికల్లో 82.93 శాతం, లోక్‌సభలో 69.98శాతం

మంథనిలో క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు (ఫైల్)

మంథని, మే 15: లోక్‌సభ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ ప్రజలు ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం భారీగా పడిపోయింది. మంథని నియోజకవర్గంలో మొత్తం 2,39,699 మంది ఓటర్లు ఉండగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 1,67,750 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకోగా 71,949 మంది ఓటర్లు ఓటుకు దూరంగా ఉన్నారు. దీంతో మంథని అసెంబ్లీ నియోజవర్గంలో మొత్తంగా 69.98 శాతం పోలింగ్ నమోదైంది. 2023 నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజవర్గంలో 82.93 శాతం పోలింగ్ నమోదు కాగా అందుకు విరుద్ధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం గణనీయంగా తగ్గి పోయింది. లోక్‌సభ ఎన్నికల్లో పార్లమెంట్ విస్తీర్ణం ఎక్కువ కావడంతో ఆయా పార్టీల్లో పోటీలో ఉన్న అభ్యర్థులకు నేరుగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను కలవక పోవడం, బతుకుదెరువు కోసం, ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతాల్లో నివసించే వారిని ఓటు వినియోగం కోసం సొంత నియోజకవర్గానికి తరలించక పోవడం, ఆయా గ్రామాల్లో ఉండే ఓటర్లను సైతం పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయక పోవడంతో పోలింగ్ శాతం భారీగా తగ్గిందని పలువురు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు ఎండ వేడమి ఎక్కువగా ఉండటంతో వృద్ధులు, మధ్య వయస్సులో ఉన్న వారు ఓటు వినియోగించుకునే ఆసక్తి చూపలేదు.

మండలాల వారీగా నమోదైన పోలింగ్

మంథని నియోజకవర్గంలోని పది మండలాల్లో మొత్తం 290 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయ. ఇందులో మంథని మండలంలో మొత్తం 57 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో 46,642 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 33,766 ఓటు హక్కు వినియోగించుకోగా 72.39 శాతం పోలింగ్ నమోదైంది. రామగిరిలో మొత్తం 47 పోలింగ్ కేంద్రాలకు గాను 38,994 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 23,455 ఓటు హక్కు వినియోగించుకోగా 60.18 శాతం పోలింగ్ నమోదైంది. కమాన్‌పూర్‌లో 20 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో 18,140 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 14,832 ఓటు హక్కు వినియోగించుకోగా 81.76 శాతం పోలింగ్ నమోదైంది. ముత్తారంలో మొత్తం 26 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో 23, 293 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 16,029 ఓటు హక్కు వినియోగించుకోగా 68. 81 శాతం పోలింగ్ నమోదైంది. కాటారంలో మొత్తం 36 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో 25,099 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 20,477ఓటు హక్కు వినియోగించుకోగా 81.58 శాతం పోలింగ్ నమోదైంది. మల్హార్‌లో మొత్తం 22 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో 20,785 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 15,511ఓటు హక్కు వినియోగించుకోగా 70.16 శాతం పోలింగ్ నమోదైంది. మహాముత్తారంలో మొత్తం 27 పోలింగ్ కేంద్రాలుడగా ఇందులో 21,640 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 15,277 ఓటు హక్కు వినియోగించుకోగా 70.60 శాతం పోలింగ్ నమోదైంది. మహదేవపూర్‌లో మొత్తం 34 పోలింగ్ కేంద్రాలుండగా ఇందులో 27,853 మంది ఓటర్లు ఉన్నారు. 18,490 ఓటు హక్కు వినియోగించుకోగా 66.38 శాతం పోలింగ్ నమోదైంది. పల్మెలలో మొత్తం 11పోలింగ్ కేంద్రాలుండగా ఇందులో 9,038 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 4,325ఓటు హక్కు వినియోగించుకోగా 47.85 శాతం పోలింగ్ నమోదైంది. పాలకుర్తిలో మొత్తం 10 పోలింగ్ కేంద్రాలుండగా ఇందులో 8,235 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 5,585 ఓటు హక్కు వినియోగించుకోగా 67.86 శాతం పోలింగ్ నమోదైంది. ఇందులో అత్యధికంగా కమాన్‌పూర్‌లో 81. 76 శాతం, అత్యల్పంగా పల్మెలలో 47.85 శాతం పోలింగ్ నమోదైంది.

తునికాకు కోతలు షురూ

- సేకరణ మాటున పొంచి ఉన్న ప్రమాదాలు
- జిలాల్లో మూడు యూనిట్లకు టెండర్

తునికాకు కట్టలు కడుతున్న దంపతులు

ముత్తారం, మే 15: అటవీశాఖ ఆధ్వర్యంలో తునికాకు కోతలు మొదలయ్యాయి. జిల్లా మొత్తంలో ఏడు యూనిట్లకు టెండర్లు పిలువగా, మూడు యూనిట్లకు మాత్రమే ఖరారయ్యాయి. రామగుండం, మంథని, ఖమ్మంపల్లి, ముత్తారం సీ టెండర్ కాకపోగ రామగిరి, ముత్తారం ఏ, ముత్తారం బీ యూనిట్లు టెండర్ ఖరారయ్యాయి. రామగిరి మండలంలో కల్వచర్ల, గౌరెడ్డిపల్లి, రత్నాపూర్, సబ్బితం, వెన్నంపల్లి గ్రామాలు ఉండగా, ముత్తారం ఏలో ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడేడ్ , ముత్తారంబీలో దర్యాపూర్, కేశన్‌పల్లి, పారుపల్లి, హరిపురం, మైదంబండ, మచ్చుపేట గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల ప్రజలు మూడు రోజుల నుంచి తునికాకు కోతల్లో నిమగ్నమయ్యారు. కాగా 50 ఆకుల కట్టకు మూడు రూపాయల చొప్పున ఆన్‌లైన్ పద్ధతిలో ప్రభుత్వమే చెల్లిస్తున్నది. అడవిలో అనుకున్నంత ఆకు లేకపోవడంతో సేకరణ కష్టంగా మారింది. ఉదయం 4 నుంచి 9 గంటల వరకు కూలీలు ఆకు సేకరణకు వెళ్తారు. ఆకును తీసుకవచ్చిన వెంటనే 50 ఆకులకు గాను ఒక కట్టగా కడుతారు. కట్టను కట్టడానికి నులిదొండ నారను ఉపయోగిస్తారు. ఆకును తీసుకువచ్చే క్రమంలోనే ఆ నులిదొండ నారను సైతం తీసుకవస్తారు. ఇక్కడి ఆకుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ఆకు సరిగా దొరక్కపోవడంతో గిట్టుబాటు కావడం లేదని కూలీలు తెలిపారు.

ఆకు చాటున పొంచిఉన్న ప్రమాదం

ఆకు సేకరణ కత్తిమీద సాములాంటిదే. చీకటి పూట అడవిలోకి వెళ్లి ఆకులు కోయడం ఇబ్బందితో కూడుకున్న పని. ఏ ఆకుచాటున ఏ ప్రమాదం పొంచి ఉంటుందోనని భయంతో సేకరిస్తారు. గుట్టపైకి వెళ్లే దారిలో విషపురుగులు, అడవి జంతువుల భయంతో బిక్కు బిక్కుమంటూ ఆకులు సేకరిస్తారు. భయంతో అందరు ఆకులు ఒకే చోట కోయడంతో ఆకు దొరకడ ఇబ్బందిగా మారిందని కూలీలు చెబుతున్నారు.

ప్రమాదం జరిగితే:

ఆకు సేకరణకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి మరణిస్తే రూ. 25 వేల నుంచి లక్ష రుపాయలు, తీవ్ర గాయాలైన వారికి రూ. 10వేలు తక్షణ సాయంగా ప్రభుత్వం అందిస్తుంది. అడవి జంతువుల దాడిలో చనిపోతే రూ. 10 లక్షలు, గాయాలపాలైతే రూ. లక్ష నుంచి 1.75 లక్షల వరకు అందిస్తున్నది.

గిట్టుబాటు అయితలేదు

ఒక కట్టకు రూ. 3 చొప్పున ఇస్తున్నారు. ఈ ధర గిట్టుబాటు అయితలేదు. తునికాకు సేకరణ కూలీలకు కట్టకు కనీసం 6 రూపాయలు ఇస్తే బాగుండు. గతంలో ఉన్నంత తునికాకు ఇప్పుడు దొరకడం లేదు. ఇద్దరం మనుషులం పోతే 100 కట్టలకు సరిపడా ఆకులను తెస్తున్నాం. రూ. 300 వస్తున్నాయి. ఏం లాభం లేదు.అధికారులు స్పందించి మాకు గిట్టుబాటయ్యేలా కృషిచేయాలి.

- చింతపూవు నరేందర్, రైతు, అడవిశ్రీరాంపూర్

17 ఎస్‌బీలే లక్ష్యం

జిల్లాలో ఏడు యూనిట్లకు గాను మూడు యూనిట్లు టెండరయ్యాయి. ఈ మూడు యూనిట్ల నుంచి 17 వందల స్టాండెడ్ బ్యాగులే లక్ష్యంగా పెట్టుకున్నాం. 50 ఆకులు ఉన్న కట్టలు 1000 అయితే ఒక స్టాండెడ్ బ్యాగు అవుతుంది. తునికాకు సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఆకు సేకరణలో ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. తునికాకు సేకరణలో కూలీలు జాగ్రత్తలు పాటించాలి. చీకటి పూట వెళ్లే కూలీలు టార్చిలైట్లు తప్పకుండా తీసుకెళ్లాలి గుట్టపైకి వెల్లటప్పుడు కేకలు వేసుకుంటు వెళ్లాలి అలా వెళ్లితే ఎమైనా అడవి జంతువులు ఉంటే పారిపోయే అవకాశం ఉంటుంది. వేసవికాలం కాబట్టి మంచినీరు వెంట తీసుకెళ్లాలి.

శివయ్య, జిల్లా అటవీశాఖ అధికారి

వారంలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

మాట్లాడుతున్న అదనపు లెక్టర్

పెద్దపల్లి, మే15: జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వారంలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో 2023-24 యాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటి వరకు 2,11,449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇంకా 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సన్నద్ధంగా ఉందని , వారం రోజుల వ్యవధిలో జిల్లాలో ధాన్యం సేకరణ పూర్తి చేయాలన్నారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డీఆర్‌డీవో రవీందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఈశ్వర్‌ను కలిసిన నాయకులు

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,మే15:పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను పలువురు పార్టీ నాయకులు కలిశారు.పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పూర్తయిన నేపథ్యంలో బుధవారం ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌లు చొప్పరి చంద్రయ్య,కోమటిరెడ్డి మల్లారెడ్డి, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు పెంచాల రాజేశం తదితరులు కరీంనగర్‌లోని ఈశ్వర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలో ఎన్నికల పోలింగ్ సరళి తదితర అంశాలపై నాయకులు ఆయనతో చర్చించారు.ఎన్నికల ప్రచారంతో పాటు పోలింగ్ సందర్భంగా పార్టి నాయకులు,కార్యకర్తలు కారు గుర్తుకు ఓటువేయటంలో అందరం మండల వ్యాప్తంగా సమిష్టిగా శ్రమించామని వారు వివరించారు.

కళాకారుల ప్రదర్శన

ధర్మారం,మే15: కటికెనపల్లిలో బుధవారం వడదెబ్బ,పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకా రులు అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో టీం లీడర్ గుండ్ల స్నేహలత బృందం సభ్యులు తమ ఆట పాటలతో పరిస రాల పరిశుభ్రత, వడ దెబ్బ తదితర అంశాల గురించి తగు జాగ్రత్తలు తీసు కోవాలని ప్రజల కు వివరించారు.తీవ్రమైన ఎండ వేడి ఉన్నందున ప్రజలు ఇంటి నుంచి బయటకు రావద్దని ఇంటి పట్టునే ఉండి ఆరోగ్యాన్ని కాపా డుకోవా లని వారు సూచించారు.ఇంటి వద్ద పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని వారు సూచిం చారు.కార్యక్రమంలో కళాకారులు దయ నర్సిం గ్, సానగొండ రవీందర్, నారగోని సరిత, మం ధని వెంకటస్వామి, సాయిల్ల శ్రీని వాస్,ఉప్పు స్పందన, కళాకారులు పాల్గొన్నారు.

గేయాలు ఆలపిస్తున్న కళాకారులు

పరామర్శ

ముత్తారం, మే 15: ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పైడ చంద్రమౌళి కుటుంబాన్ని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శిం చారు. ముందుగా చంద్రమౌళి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ హత్య దారుణం

ముత్తారం, మే 15: ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధి లో కాటాపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ సుజాతను హత్య చేయడం దారుణమని అంగన్‌వాడీ టీచర్ల మండల ము త్తారం అధ్యక్షురాలు మల్యాల శోభ ఖండించారు. మంగళ వారం మధ్యాహ్నం విధులు ముగియగానే తన స్వగ్రామం ఏటూరు నాగారానికి పయనమైన అంగన్ టీచర్ సుజాత బుధవారం ఉదయం తాడ్వాయి సమీపం లో అటవీ ప్రాంతంలో కొందరు కూలీ పనుల కోసం వెళ్లగా అక్కడ సుజాత మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందజేశారని సుజాత మెడకు స్కార్ఫ్ తో చుట్టి ఉరేసి హతమార్చినట్లుగా గుర్తించారని అదేవిధంగా సుజాత ఒంటిపై ఉన్న 4 తులాల బంగారం, సెల్ ఫోన్ కూడా దుండగులు ఎత్తుకెళ్లారని ఈ కేసులో నిందితులను వెంటనే గుర్తించి పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

నంబర్ లేని ట్రాక్టర్లతో

ఇసుక అక్రమ రవాణా

నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్ తో తరలిస్తున్న ఇసుక

జూలపల్లి, మే 15 : మండలంలో ఇసుక వ్యాపారులు అడ్డదారులు తొక్కుతున్నారు. అధికారుల కళ్లుగప్పి వక్రమార్గాల్లో ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇసుక సరఫరా జోరుగా సాగిస్తునారు. సుల్తానాబాద్ మండలం నుంచి జూలపల్లి, ఎలిగేడు మండలాలకు విచ్చల విడిగా ఇసుక తరలిస్తున్నారు. పూర్తిస్థాయిలో ధ్రువీకరణ పత్రాలు లేకుండా మైనర్లతో నంబర్ లేని ట్రాక్టర్లు నడిపిస్తూ ఇసుక తరలిస్తున్నారు. వాహనాలకు అపరాధ రుసుం పడకుండా నంబర్ లేని ట్రాక్టర్ల ద్వారా ఇసుక దందా దర్జాగా కొనసాగిస్తున్నారు. వాహనాలకు నంబర్ లేకుండా రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నంబర్ లేకుండా రహదారులపై తిరుగుతున్న ఇసుక ట్రాక్టర్లను గుర్తించడంలో రోడ్డు రవాణా సంస్థ విఫలమవుతుందనే ఆరోపనలు వ్యక్తమవుతున్నాయి. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో ఆంతర్యమేమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు మామూళ్లు ముట్టజెప్పుతున్నామనే ధీమాతో ఇసుక వ్యాపారులు ఉన్నట్లు సమాచారం. నంబర్లు లేని ట్రాక్టర్ల అక్రమ ఇసుక వ్యాపారానికి చెక్ పెట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం

అంతర్గాం, మే 15: అంతర్గాం ఎంపీడీవో కా ర్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం జరి గింది. ప్రజల కనీస మౌలిక వసతులపై ఎంపీడీవో ఎండీ వాజీద్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో శానిటేషన్, తాగునీటి సమస్యపై పురోగతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి పనుల పురోగతి, హరితహారం, మొక్కలకు నీటి సరఫరాపై సుధీర్ఘం గా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఏపీఓ రమేశ్, ఈసీ, టీఏ, పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ సహాయకులు హాజరయ్యారు.

మజ్జిగ పంపిణీ

రామగిరి, మే 15: సెంటినరీకాలనీ అంగడి బజారులో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ పీవో నూకరమేశ్ సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బొడ్డు వినయ్, గంధి శ్రీనివాస్, మేకల మారుతి, వెంకటేష్, సమ్మయ్య, రహీం పాల్గొన్నారు.

రత్నాపూర్‌లో ఎల్లమ్మ ఉత్సవాలకు ముస్తాబు

రామగిరి, మే 15: మండలంలోని రత్నాపూర్‌లో రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలకు దేవాలయం ముస్తాబైంది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని గౌడ సంఘం అధ్యక్షులు ముక్కెర ఓదెలు, దేవాలయం చైర్మన్ ముక్కెర జంగేటి కుమార్, కెక్కర్ల శ్రీని వాస్, దాసరి రామన్నయ మోత్కూరి శ్రీనివాస్, ముక్కెర సతీశ్, సమ్మయ్య, రమేశ్, సత్తయ్య, చిన్న, రాకేశ్, మొగిలి, నగునూరి సతీశ్ తెలిపారు. గురువారం పోచమ్మ ఉత్సవాలు, 17, 18న జోగు కార్యక్రమం, 19 నుంచి 22 వరకు రేణుక ఎల్లమ్మ కొలుపు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

బీరన్న ఉత్సవాలు

జూలపల్లి, మే 15 : చీమలపేటలో బుధవారం బీరన్న కల్యాణోత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. ఆలయం ఆవరణలో పూజారులు నాగెల్లి పట్నం వేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అగ్ని గుండాలు ఏర్పాటు చేసి కొంతమంది భక్తులు నడిచి వెళ్లి భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. ఇక్కడ ఎమ్మెల్యే విజరమణారావు, మాజీ ఎమ్మెల్య